## క్లుప్తంగా

### ఆలయ వార్షిక పూజలు



ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ చైతన్యనగర్‌లోని నాగదేవత అమ్మవారి ఆలయ వార్షిక పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు విద్యాకల్పనలు అమ్మవారిని దర్శించుకొని పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### ఆలయానికి ఎలక్ట్రికల్ డ్రమ్ విరాళం



మోతీనగర్: మోతీనగర్ ఎక్స్‌టెన్షన్‌లోని శివరామాంజనేయ ఆలయానికి కబీర్‌నగర్‌కు చెందిన రమేష్ ఎలక్ట్రికల్ డ్రమ్మును ఆదివారం అందజేశారు. హారతి సమయంలో, పవళింపు సేవలో ఎలక్ట్రికల్ డ్రమ్ ఉపయోగపడుతుందని ఆలయ ప్రధాన సేవకుడు రమేష్ అయ్యంగార్ తెలిపారు. ఆలయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరైనా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

### సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో అన్నదానం



మోతీనగర్: అన్ని దానాల కన్నా అన్నదానం మహాగొప్పదని మోతీనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యుడు బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ మానసిక ప్రభుత్వ వైద్యశాలలో మోతీనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంపాదించిన దానిలో కొంతైనా సమాజ సేవ కోసం కేటాయించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



జ్యూట్ బ్యాగు అందజేస్తున్న అన్నెం కోటిరెడ్డి తదితరులు

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులు వాడాలని లయన్స్ క్లబ్ ఆఫ్ పర్యావరణ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నెం కోటిరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని పలు సంతల్లో, రైతు బజార్‌ల వద్ద ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు.

### రామకృష్ణ వీధిలో స్పీడ్ బ్రేకర్లు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి వివేకానందనగర్, రామకృష్ణ వీధిలోని మిత్రమండలి ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ప్రగతి మహిళా కళాశాల యాజమాన్యం రవీందర్‌రావు, జి. ప్రసాద్, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, మహేష్‌రెడ్డి, వెంకటేశ్వరరావుల సహకారంతో కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. త్వరలో ఇంకా మిగిలిన పనులు త్వరలో మొదలవుతాయని, రేడియం పెయింటింగ్ సైన్ బోర్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు.

### చలివేంద్రం ప్రారంభం

మియాపూర్: వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడుతాయని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మియాపూర్‌లోని ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ వద్ద ఎలమంచి ఉదయ్ కిరణ్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులున్నారు.

## ముందస్తుగానే యూనిఫాంలు!



**507 ప్రభుత్వ పాఠశాలల్లో 89,465 మంది విద్యార్థులు**

- మహిళా సంఘాలతో దుస్తులు కుట్టించేందుకు చర్యలు
- జిల్లాకు చేరిన క్లాత్.. మే 20 వరకు ఒక జత రెడీకి కసరత్తు

సాక్షి,సిటీబ్యూరో: వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికే విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తులు అందించేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే జిల్లాకు వస్త్రం చేరుకోగా ఎంఈవోలు, ఏపీఎంల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేస్తున్నారు. వారు విద్యార్థుల కొలతలు కూడా తీసుకున్నారు. మండల కేంద్రాల్లో నిర్దేశించిన మండల సమాఖ్య కేంద్రాల్లో కుట్టు పనులు మొదలయ్యాయి. ప్రతి విద్యార్థికీ కనీసం ఒక జత దుస్తులైనా మే 20 లోగా సిద్ధం చేయాలని సంఘాలకు అధికారులు లక్ష్యం విధించారు. పాఠశాలలు పునఃప్రారంభం రోజు విద్యార్థులు నూతన దుస్తుల్లో హాజరయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**507 పాఠశాలలు.. 86,465 మంది విద్యార్థులు**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 507 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 86,465 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల కోసం వస్త్రం (క్లాత్)పంపించడంతో మండలాల వారీగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) చేరవేసింది. మొదటి విడతలో వచ్చిన క్లాత్‌ను స్వయం సహాయక సంఘాల మహిళలకు కుట్టేందుకు అప్పగించారు. మిగతా క్లాత్ వచ్చేలోగా ఈ దుస్తుల తయారీ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లాలోని 144 మహిళా సంఘాల్లోని 1,099 మంది మహిళా సభ్యులు దుస్తుల తయారీలో నిమగ్నమయ్యారు.

**6,7 తరగతుల బాలురకు..**

ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి పదో తరగతి బాలురకు మాత్రమే ఇప్పటివరకు ఏకరూప దుస్తుల్లో ప్యాంట్లు అందిస్తున్నారు. అయితే విద్యాశాఖ తాజా నిర్ణయం మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి 6, 7 తరగతుల బాలురకు కూడా నిక్కరు కాకుండా ప్యాంట్ అందించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ఏడో తరగతి పిల్లలు నిక్కరు తొడగడం సరికాదని తల్లిదండ్రులు పేర్కొనడంతో పాటు నిక్కర్లు వద్దని చాలామంది విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ తాజా నిర్ణయంతో విద్యార్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**మానిటరింగ్ చేసేందుకు అధికారుల నియామకం**

విద్యార్థుల యూనిఫాంలు సత్వరమే కుట్టేలా ఆయా సెంటర్లను మానిటరింగ్ చేసేందుకు ప్రభుత్వం డీపీఎం, ఏపీఎంలను నియమించింది. గతంలో దుస్తులు కుట్టే పనులను స్థానిక కాంట్రాక్టర్లకు అప్పగించటంతో పాఠశాలలు పునఃప్రారంభమై నాలుగైదు నెలలు గడిచే వరకు కూడా యూనిఫాంలు అందించే వారు కాదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ జాప్యానికి చెక్ పెట్టడంతో పాటు స్థానిక మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో దుస్తులు కుట్టే పనిని మహిళలకు అప్పగించడంపై మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేడ్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

- చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

ఆల్విన్‌కాలనీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒక వ్యక్తి కాదని శక్తి అని, ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్రపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ముఖ్య వక్తలుగా ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ హాజరయ్యారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సి.ఎల్. వెంకటరావు, డాక్టర్ రామ్ సింగ్ నాయక్, డాక్టర్ చంద్రశేఖర్, భరత్, డాక్టర్ జ్యోతి, అశోక్, రామరాజు, మణిభూషణ్, శ్రీనివాస్, సీతారామరాజు, వేణుగోపాల్ యాదవ్, అరుణ్‌కుమార్, నరసింహాచారి, వసంత్ యాదవ్, శేషయ్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డులోని వర్‌టెక్స్ ప్లెజెంట్, బృందావన్ ఎస్టేట్స్‌లోని వరసిద్ధి గణపతి ఆలయంలో ఆదివారం వరసిద్ధి వినాయకస్వామి, మహాలింగేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోనేరు ప్రసాద్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రసాద్ సేవలు మరువలేనివి : సీపీఎం



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఆల్విన్‌కాలనీ: పెన్షనర్ల సంఘం నాయకులు ఎల్.డీ. ప్రసాద్ శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, సీపీఎం నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం హైదర్‌నగర్ శాఖ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రసాద్ హెచ్‌ఎంటీలో పని చేస్తున్న సమయంలో కార్మిక ఉద్యమంలో చురుగ్గా పని చేశారన్నారు. ఎల్.డి. ప్రసాద్ నేత్ర దానం చేయటం ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డి.జి. నరసింహారావు, జిల్లా కార్యదర్శి పి. సత్యం, జనార్దన్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆర్. వరప్రసాద్, సీపీఎం కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన





మాదాపూర్: కళాకారులు భరతనాట్య ప్రదర్శనతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నారాయణీ నాట్యాలయ గురువు సంతోష్‌కుమార్ తమాంగ్ తన శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనను ప్రదర్శించి అలరించారు. పుష్పాంజలి, విఘ్నేశం అలరిప్పు, శబ్దం, పదవర్ణం, నటనం ఆదినార్, నందిచోల్, క్షేత్రయ్య పదం , తిల్లాన తదితర అంశాలను కళాకారులు వీరింద, శాన్వి, సహస్ర, అంకిత, సోమా, ఉర్విజ, ఐశ్వర్య, ఇషితా, మోహన, రుచిత, హరిణి, భావన ప్రదర్శించి సందర్శకులను అలరించారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఆల్విన్‌కాలనీ: వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. వివేకానందనగర్ డివిజన్, మాధవరం నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. అదేవిధంగా వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 25 ఏళ్ల బీఆర్‌ఎస్ గొప్పతనాన్ని, 10 ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీష్, బొబ్బిలి రమణారెడ్డి, మధు, ప్రవీణ్, రవీందర్, జై రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్, ప్రభాకర్, జగదీష్, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కుమార్, రామచందర్, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**సభకు కదలాలి**

ఓల్డ్ బోయిన్‌పల్లి: వరంగల్‌లో బీఆర్‌ఎస్ నిర్వహిస్తున్న బహిరంగ సభకు డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కదలాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ఫాన్, మేకల హరినాథ్ నాయకులు సయ్యద్ ఏజాజ్, కర్రె జంగయ్య, బాలరాజు, పిట్ల రాజు, బుర్రి యాదగిరి ఖాదీర్, రాజుగౌడ్, కుమ్మరి బాలరాజు, రాజు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరగౌని శంకర్‌గౌడ్‌కు ఘన నివాళి



కొమరగౌని శంకర్‌గౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న రవికుమార్‌యాదవ్, సురేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్

రాయదుర్గం: శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు కొమరగౌని శంకర్‌గౌడ్‌కు స్థానిక నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఖాజాగూడలో ఆయన గృహంలో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్‌తోపాటు పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు, సన్నిహితులు, స్నేహితులు, వ్యాపార, వాణిజ్యవేత్తలు, బంధువులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దయావతి, లక్ష్మమ్మ, వెంకటేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, గణేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నాడు అపరిశుభ్రం.. నేడు ఆకర్షణీయం

**రూపురేఖలు మారిపోయిన బర్లకుంట చెరువు | సహకారమందించిన విద్యార్థులు**



ఇప్పుడిలా..



2024లో గచ్చిబౌలిలోని బర్లకుంట చెరువు పరిస్థితి

రాయదుర్గం: ఏడాది క్రితం వరకు ఆ చెరువులో మురుగునీరు, గుర్రపుడెక్క మాత్రమే ఉండేవి. ఇపుడు చెరువు రూపురేఖలే మారిపోయి ఆకర్షణీయమైన ప్రాంతంగా మారింది. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల చొరవతో 'ధృవాంశ్' స్వచ్ఛంధ ఎన్‌జీఓ సంస్థ గచ్చిబౌలిలోని బర్లకుంట ను దత్తత తీసుకొని ఏడాదిలో సుందరంగా మార్చేసింది. అదే బర్లకుంట చెరువు. నాలుగు ఎకరాల్లో విస్తరించి ఉన్న బర్లకుంట చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, 20 లైట్లను ఏర్పాటు చేయడంతో మరింత ఆకర్షణీయంగా మారింది.

**మొత్తం 16వేల మొక్కలు**

ఏడాది క్రితం బర్లకుంట పరిసరాలు అపరిశుభ్రంగా ఉండేవి. బర్లకుంట ప్రాంతంలో గ్రీనరీ పెంపునకు ధృవాంశ్ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. అందులోభాగంగా చుట్టూ ఆకట్టుకునేలా రకరకాల 10వేల మొక్కలు నాటి వాటిని పెంచుతున్నారు. అంతేకాకుండా చెరువులోని నీటిని శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవడంతో కుంట మధ్యలో తేలియాడేలా 'వెట్ ఫ్లోటింగ్ ట్రీట్‌మెంట్ వెట్‌ల్యాండ్' పేరిట 6వేల మొక్కలు నాటి కుంట లో తేలియాడేలా మార్చి ఆకట్టుకునేలా చేశారు. ముఖ్యంగా 10వేల మొక్కలలో అశ్వగంధి, తులసి, జట్రోప, కేలా, మందార, జూలామాత్రిపత్రి, దోమల నివారణ మొక్కలు, హర్‌సింగార్, ఇన్సూలిన్ మొక్కలు, సింధూరి వంటి వాటిని ఏర్పాటు చేశారు. స్థానిక పాఠశాలలు, కళాశాలలు, ఐఐటీ హైదరాబాద్ విద్యార్థుల సహకారంతో క్లీనప్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేయించారు. అలాగే మురుగు నీరు చేరకుండా చర్యలు చేపట్టారు.



'వెట్ ఫ్లోటింగ్ ట్రీట్‌మెంట్‌వెట్‌ల్యాండ్' పద్ధతిలో మొక్కలు నాటి పెంచుతున్న దృశ్యం



క్లీనప్‌డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులు(ఫైల్)



పెయింటింగ్ వేస్తున్న విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు..(ఫైల్)

**మరింత ఆకర్షణీయంగా మారుస్తాం**



బర్లకుంటను 2026 వరకు దత్తత కొనసాగిస్తాం. ఈ కుంట నిర్వహణ సమస్యగా మారింది. నగరంలోనే మోడల్ లేక్‌గా మార్చాం. జీహెచ్‌ఎంసీ, హైడ్రా చొరవ తీసుకొని నామమాత్ర రుసుము వసూలు చేసే అనుమతి ఇస్తే మరింత ఆకర్షణీయంగా మార్చేలా అవకాశం కల్పించాలని యోచిస్తున్నాం.

– మధులికాచౌదరి–సీఈఓ, ధృవాంశ్ స్వచ్ఛంధ ఎన్‌జీఓ సంస్థ